# ప్రాథమిక పాఠశాలల కాలనిర్ణయ పట్టిక

## ఎ. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు

| 1 నుండి 5 తరగతులకు | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఎనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 9-00 | 9-05 | 9-05<br>9-15 | 9-15<br>10-00 | 10-00<br>10-40 | 10-40<br>10-50 | 10-50<br>11-30 | 11-30<br>12-10 | 12-10<br>1-00 | 1-00<br>1-40 | 1-40<br>2-20 | 2-20<br>2-30 | 2-30<br>3-10 | 3-10<br>3-45 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 50 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 35 ని॥ |

## బి. ఒంటిపూట బడులకు

| 1 నుండి 5 తరగతులకు | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | మూడవ పీరియడ్ | స్వల్ప విరామం | నాల్గవ పీరియడ్ | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 07-45 | 07-50 | 07-50<br>08-00 | 08-00<br>08-40 | 08-40<br>09-20 | 09-20<br>10-00 | 10-00<br>10-20 | 10-20<br>11-00 | 11-00<br>11-40 | 11-40<br>12-30 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 20 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 50 ని॥ |

# ప్రాథమిక పాఠశాలల్లో సబ్జక్టుల వారీగా పీరియడ్ల విభజన

| క్రమ సంఖ్య | సబ్జక్టు/అంశం | ప్రతిపాదించిన పీరియడ్లు |
|---|---|---|
| | అ. భాషలు | |
| 1. | మాతృభాష / ప్రథమ భాష | 10 పీరియడ్లు |
| 2. | ద్వితీయ భాష - ఆంగ్లం | 6 పీరియడ్లు |
| 3. | గ్రంథాలయ పుస్తక పఠనం, ప్రతిస్పందన | 2 పీరియడ్లు |
| | ఆ. భాషేతర అంశాలు | |
| 4. | గణితం | 10 పీరియడ్లు |
| 5. | పరిసరాల విజ్ఞానం | 6 పీరియడ్లు |
| | ఇ. సహపాఠ్య అంశాలు | |
| 6. | ఆరోగ్య వ్యాయామ విద్య | 5 పీరియడ్లు |
| 7. | పని, కంప్యూటర్ విద్య | 2 పీరియడ్లు |
| 8. | విలువల విద్య, జీవన నైపుణ్యాలు | 3 పీరియడ్లు |
| 9. | కళలు, సాంస్కృతిక విద్య | 4 పీరియడ్లు |
| | మొత్తం పీరియడ్లు | 48 పీరియడ్లు |

### కాలనిర్ణయ పట్టిక - సూచనలు

- విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం పాఠశాల పని దినాలు 220 రోజులకు తగ్గరాదు. వారానికి బడి 45 గంటలు పనిచేయాలి. అంటే రోజు 7 1/2 గంటలు పనిచేయాలి. దీంట్లో రోజు తప్పనిసరిగా 5 గంటలు పిల్లలు అభ్యసన పనులలో నిమగ్నం కావాలి. మిగతా 2 1/2 గంటల సమయంలో ఉపాధ్యాయులు బోధన కోసం సంసిద్ధులు కావాలి. పని అనుభవం, ఆటలు, ఆరోగ్యం, కళలు మొదలైన వాటికి కూడా ఈ సమయాన్ని వినియోగించాలి.
- ఉపాధ్యాయులకు సబ్జెక్టు వారీగా బాధ్యతలు కేటాయించాలి. అంటే ఉపాధ్యాయులు తమకు కేటాయించిన తరగతులకు చెందిన విషయాలను (Subjects) తామే బోధించాలి.
- ఉపాధ్యాయులు తమ తరగతికి చెందిన కాలనిర్ణయ పట్టికను తరగతి గదిలో ప్రదర్శించాలి. ప్రధానోపాధ్యాయుని వద్ద అన్ని తరగతులకు చెందిన కాలనిర్ణయ పట్టిక అందుబాటులో ఉండాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో కార్యక్రమం ద్వారా పాఠాలు ప్రసారమౌతున్న రోజుల్లో ఆ తరగతికి చెందిన కాలనిర్ణయ పట్టికలో స్వల్ప మార్పులు చేసుకోవాలి.
- కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో కంప్యూటరు ఆధారిత అభ్యసనం కోసం తరగతివారీగా కాలనిర్ణయ పట్టికలో సమయాన్ని కేటాయించుకోవాలి.
- ఒకటవ తరగతికి రెగ్యులర్ ఉపాధ్యాయుడు మాత్రమే బోధించాలి.
- తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్లం సబ్జెక్టుల వలననే ఆరోగ్య విద్య, కళా విద్య, పని విద్య, ఆటలు వ్యాయామ విద్య, సంగీతం మరియు నాట్యం వంటి వాటిని కూడా సబ్జెక్టులుగానే భావించాలి. వాటికి కేటాయించిన పీరియడ్లలో తప్పనిసరిగా వాటిపై పిల్లలకు అభ్యాసం కల్పించాలి.
- ప్రధానోపాధ్యాయుడు ఆ రోజు హాజరుకాని ఉపాధ్యాయుల స్థానంలో తాత్కాలిక కాలనిర్ణయ పట్టికను రూపొందించి అమలు పరచాలి. ఎట్టి పరిస్థితులలోను విద్యార్థులను తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేకుండా ఖాళీగా ఉంచరాదు.
- పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను రీడింగ్ పిరియడ్‌లో పిల్లలతో చదివించాలి. పిల్లలు ఇంటికి పుస్తకాలను తీసుకెళ్లి చదివేలా వారిని ప్రోత్సహించాలి. పుస్తకాలను చదివి బాధ్యతగా వాటిని తిరిగి పాఠశాలకు తెచ్చి యిచ్చే విధంగా అలవాటు చేయాలి.